# ECHO OF HIS CALL
# ప్రతిధ్వనించు పిలుపు
TELUGU

India's National Spiritual Newspaper ₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

1969 TO 2029 ECHO OF HIS CALL SINCE 1950

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXXI YEAR OF OUR LORD JESUS CHRIST, 2026 JULY No. 08


## THE HOLY BIBLE
Please memorize this portion

కీర్తనలు 3:1-8

1. యెహోవా, నన్ను బాధించువారు ఎంతో విస్తరించియున్నారు నామీదికి లేచువారు అనేకులు.

2. దేవుని వలన అతనికి రక్షణ యేమియు దొరకదని నన్ను గూర్చి చెప్పువారు అనేకులు.

3. యెహోవా, నీవే నాకు కేడెముగాను నీవే నాకు అతిశయాస్పదముగాను నా తల ఎత్తువాడవుగాను ఉన్నావు.

4. ఎలుగెత్తి నేను యెహోవాకు మొఱ్ఱపెట్టునప్పుడు ఆయన తన పరిశుద్ధ పర్వతమునుండి నాకుత్తర-మిచ్చును.

5. యెహోవా నాకు ఆధారము, కాబట్టి నేను పండుకొని నిద్రపోయి మేలుకొందును

6. పదివేలమంది దండెత్తి నా మీదికి వచ్చి మోహరించినను నేను భయపడను

7. యెహోవా, లెమ్ము, నా దేవా నన్ను రక్షింపుము నా శత్రువులందరిని దవడ యెముకమీద కొట్టువాడవు నీవే, దుష్టుల పళ్లు విరుగగొట్టు-వాడవు నీవే.

8. రక్షణ యెహోవాది నీ ప్రజలమీదికి నీ ఆశీర్వాదము వచ్చునుగాక.

# మీరు చూడగలిగిన దానికి అవతల మన ప్రభువైన యేసుక్రీస్తు పనిచేయగలడు!!!

## Our Lord Jesus Christ Can Work Beyond What You Can See!

సహోదరి. ఏంజలిన్



ప్రతిధ్వనించు పిలుపు విస్తరించబడిన కుటుంబమునకు మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు అమూల్యమైన నామములో శుభములు. తన కృపచేత, దేవుడు 2026 రెండవ భాగములోనికి అడుగుపెట్టుటకు మమ్ములను బలపరచాడు. ఆయన సమాధానము, ఆదరణ, సమృద్ధియైన అనుగ్రహము మరియు కృప మీలో ప్రతి ఒక్కరి మీద నిలిచియుండాలని నేను ప్రార్థించుదును.

బైబిలులోని నాకిష్టమైన వచనములలో ఎఫెసీ... 3:20 ఎల్లప్పుడు నా కిష్టమైన వచనము.

మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాట-న్నిటికంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయశక్తిగల దేవునికి.

మన ప్రభువైన యేసుక్రీస్తు మన ఊహలన్నిటికంటే మించిన శక్తిగలవాడు. మనము చూడలేని లేక ఊహించని వాటన్నిటికంటే నెరవేర్చుటకు సామర్థ్యము గలవాడు. మనకు వ్యతిరేకముగ పనిచేయు పరిస్థితులను మనకు అనుకూలమైన ఆశీర్వాదములుగా ఆయన త్రిప్పగలడు. గత నెలలలో మీరు వేటిద్వారా వెళ్లారో నాకు తెలియదు.

తరువాయి భాగము 3వ పేజీలో


ప్రతిధ్వనించు పిలుపు



క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!

ప్రతిరోజు పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారిచేత

2 నిమిషముల వర్తమానము!

ఇంగ్లీషు, హిందీ భాషలలో- 1 AM

తమిళము మరియు తెలుగు భాషలలో - 2 AM

మరియు

తమిళము మరియు ఇంగ్లీషు వర్తమానము మరియు ప్రార్థన

ఆదివారము 8:30 మరియు 6 PM

మీరు ఆశీర్వదించబడినట్లయితే దయచేసి సబ్‌స్క్రైబ్ చేయండి మీరు ప్రేమించే మరియు లక్ష్యముచేయువారితో షేర్ చేయండి.

# ECHO OF HIS CALL - (Marching towards 60th year)

## *from your dearly beloved brother...*





### మా మిషన్ విధానము

అది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధించబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.


**HON. EDITOR-IN-CHIEF**
Rev. Dr. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.

**EX MANAGING EDITOR**
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**GENERAL MANAGER**
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.

**ADMINISTRATION**
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)

**EDITORIAL BOARD**
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.

**EDITOR, PUBLISHER & PRINTER**



Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858
95661 31858

**E.MAIL**
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org

**YOUTUBE CHANNEL**
Echo of His Call


### నా అంగలార్పును నీవు నాట్యముగా మార్చియున్నావు...
### - కీర్తన 30:11

ప్రభువునందు ప్రియులారా,

మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు అమూల్యమైన నామములో మీకు శుభములు!

యేసుక్రీస్తు తనకు తానే యుద్ధములు, యుద్ధ సమాచారములు, పోరాటములు, కరువులు, తెగుళ్ళు, భూకంపములు, విశ్వాసులకు వ్యతిరేకముగా హింసలు, హత్యలు, అన్యాయం, అబద్ధ ప్రవక్తలు, మరియు అక్రమము విస్తరించుట అను మొదలగునవి యుగాంతమునకు సూచనలు అని చెప్పాడు (మత్తయి 24:3-12). నేటి ప్రపంచములో ఈ సంఘటనలు జరుగుతుండగా మనం చూస్తున్నప్పుడు, గడియ యొక్క తీవ్రత మనకు జ్ఞాపకము చేయబడినది.

కాబట్టి, మనకు ఇంకను అవకాశము ఉన్నప్పుడే, లేఖనము యొక్క హెచ్చరికకు మనము నమ్మకముగా లోబడదాము.

> వాక్యమును ప్రకటించుము, సమయమందును అసమయమందును
> ప్రయాసపడుము, సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు
> ఖండించుము గద్దించుము బుద్ధిచెప్పుము. 2 తిమోతి 4:2.

ఈ దైవిక బాధ్యత పట్ల మనం ఎల్లప్పుడు స్పృహతో ఉండాలి.

దేవుని కృపచేత, మా పరిచర్యలన్నిటిలో ఆయన సమృద్ధి ఆశీర్వాదములను నిరంతరము అనుభవించుచున్నాము. ఒకే సమయములో అనేక పరిచర్యలను నడిపించుటకు ఏ విధముగా సాధ్యమవుతుందని అనేకులు ఆశ్చర్యపోవుదురు. అయినప్పటికీ, దేవుడు ఇచ్చిన బలము మరియు కృపచేత, ఏ బాధ్యతను నిర్లక్ష్యము చేయకుండ మాకు అప్పగించబడిన ప్రతి పరిచర్యను నెరవేర్చుటకు మేము సామర్థ్యులమైతిమి. దేవునికే సమస్త మహిమ కలుగును గాక!

దేవుని కృపచేత సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల మరియు చేపాక్ మరియు సంతోషపురములోని నెహెమ్యా బైబిల్ కళాశాలల తమిళ తరగతులు జూన్ 04న ప్రారంభమయ్యాయి, మరియు హిందీ తరగతులు జూలై 06వ తేదిన ప్రారంభమగును. అదనముగా, నెహెమ్యా బైబిల్ కళాశాలల గ్రాడ్యుయేషన్ కార్యక్రమము 2026 జూలై 04వ తేదిన నిర్వహించబడుతుంది.

అధిక బాధ్యతలు మరియు భారీ పనులచేత మేము అనేకసార్లు భారమును అనుభవించుచున్నప్పటికీ, దేవుడు మా బాధ్యతలు విజయవంతముగా నిర్వహించడానికి మమ్ములను నిరంతరము బలపరచుచున్నాడు.

ప్రభావవంతముగా ఈ పరిచర్యలను ముందుకు తీసుకొని వెళ్లుటకు, మేము దర్శనము కలిగిన, నమ్మకత్వము కలిగిన మరియు సమర్థత కలిగిన పనివారిని అవసరతగా కలిగియున్నాము. మేము ఇంగ్లీషు మరియు హిందీ భాషలలో ప్రావీణ్యత కలిగిన అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ కొరకు దరఖాస్తులను మరియు ప్రార్థనలను ఆహ్వానిస్తున్నాము. అదే విధముగా ఉపాధ్యాయులు, మేనేజర్లు, సెక్రటరీలు, కార్యాలయము సిబ్బంది, ముద్రణా పనివారు, కార్యాలయ అసిస్టెంట్లు


Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) BIBLECOR - Postal Courses (3 languages) YouTube Ministry Online Courses Theological Correspondence Courses (2 languages) Church Planting Nehemiah Bible Colleges Gospel Printing Press Great Commission Partners St. Paul's Matriculation School Crusades Community Development

హౌస్‌కీపింగ్ సిబ్బంది, వంటచేయు స్త్రీలు, సెక్యూరిటీ వ్యక్తులు, డ్రైవర్లు మరియు పరిచర్య కొరకు ప్రత్యేక పిలుపు కలిగిన పాస్టర్లు అను మొదలగువారికొరకు కూడ దరఖాస్తులను మరియు ప్రార్థనలను ఆహ్వానిస్తున్నాము.

నమ్మకమైన మరియు సామర్థ్యము కలిగిన వ్యక్తులను ప్రభువు పంపిన ప్రకారము మేము భర్తీ చేయుటానికి మరియు సహకరించడానికి సిద్ధముగా ఉన్నాము. తన పని కొరకు సరియైన ప్రజలను దేవుడు లేపునట్లు దయచేసి ప్రార్థించుము.

కోత విస్తారమే గాని పనివారు కొద్దిగా ఉన్నారు గనుక తన కోతకు పనివారిని పంపుమని కోత యజమానుడుని వేడుకొనుడని తన శిష్యులతో చెప్పెను. - మత్తయి 9:37-38.



2026 జూలై 04వ తేదిన యెహోవా బైబిల్ కళాశాల నుండి గ్రాడ్యుయేషన్ పొందబోవు వారిలో కొందరు.

2026-2027 తరువాయి అకాడమిక్ సంవత్సరము గురించిన వివరములను మరియు గ్రాడ్యుయేషన్ కార్యక్రమమును గురించి చర్చించుటకు 16-05-2026న యెహోవా బైబిల్ కళాశాల ఉపా-ధ్యాయుల మీటింగ్ ఏర్పాటుచేయబడినది.

దేవుని భయముతో, శ్రద్ధతో, నమ్మకముగా ప్రభువును సేవించుటకు మేము పోరాడుచుండగా మీ నిరంతర ప్రార్థనలను మరియు సహకారమును దీనమనస్సుతో కోరుకొనుచున్నాము.

క్రీస్తుయేసునందు మహిమైశ్వర్యములో మీ అక్కఱలన్నిటిని దేవుడు తీర్చునట్లు మీ కొరకు మరియు మీ కుటుంబముల కొరకు మా ప్రార్థనలు ఎల్లప్పుడు ఉంటాయని మీరు నిశ్చయత కలిగియుండుడి.

మీ అందరికి కృప తోడుగా ఉండును గాక. ఆమేన్!

క్రీస్తుయేసునందు, మీ సేవకుడు,

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్,

E.mail : sam@echoofhiscall.org

1వ పేజి తరువాయి భాగము

మేలుకలుగుటకై సమస్తమును సమకూర్చడములో యేసుక్రీస్తువారు శక్తిగలవాడు అని మీరు నిశ్చయముగా తెలుసుకోవాలని నేను కోరుకొనుచున్నాను-మీకు నిద్రలేని రాత్రులను కలుగజేసిన వాటి విషయము కూడ.

హగ్గయి 2:6 నందు మనము ఈ విధముగా చదువుకొంటాము. సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చునదేమనగా - ఇక కొంతకాలము ఇంకొకసారు ఆకాశమును భూమిని సముద్రమును నేలను నేను కంపింపజేతును.



ఇక కొంతకాలము ఇంకొకసారు ఆకాశమును భూమిని సముద్రమును నేలను నేను కంపింపజేతును.

తన ఉద్దేశములను నెరవేర్చుట కొరకు ఆకాశములను మరియు భూమిని కదలించుటకు దేవుడు సామర్థ్యుడు. మీరు ఊహించగలరా? మీ కొరకు మరియు నా కొరకు అనుకూలముగా సృష్టికర్తయైన దేవుడు సమస్తమును కదలించగలడు!

ప్రియమైన సహోదర మరియు సహోదరీ-మణులారా, మన జీవితములలో దేవుని పిలుపును నెరవేర్చకుండ మనలను అనేకసార్లు దారి తప్పిస్తాడు. మనము దృష్టిని కోల్పోయి ప్రాముఖ్యత లేనివాటిమీద మనస్సు పెట్టునట్లుగా సాతాను చేస్తాడు. వాడు ఏ విధముగా దీనిని చేస్తాడు? బాహ్యాపరముగా మరియు అంతరంగికముగా సమస్యలను పరిచయము చేయుడము

బాహ్యాపరమైన యుద్ధములను ఎదుర్కొనుటకు దేవుడు మనలను పిలిచినప్పుడు, శత్రువు లోపల ఆటంకములను కలుగజేస్తాడు. లోపల అనగా మన కుటుంబములలో మరియు మన సంఘములలో-వీటివలన మనము మన దృష్టిని కోల్పోవుతాము. బయట మంటలను ఆర్పడానికి బదులుగా, మన స్వంత ఇళ్ళలోనే మంటలతో పోరాడుతున్న పరిస్థితులను కలిగియుంటాము. మన స్వంత కుటుంబ సభ్యులను లేక తోటి విశ్వాసులను శత్రువులుగా మనము చూచునట్లు సాతాను మనలను మోసము చేస్తుంది.





అత్యంత ప్రాముఖ్యమైన గమనిక!

భవిష్యత్తులో ప్రతిధ్వనించు పిలుపు తపాలా పంపకములో అనివార్యమైన అంతరాయములు కలుగవచ్చును. ఎటువంటి అంతరాయము కలుగకుండ ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుకొనుటకు మీరు కోరుకున్నట్లయితే, దయచేసి మీ పేరు, చిరునామా, ఈ-మెయిల్ మరియు వాట్సాప్ నంబర్ అను మొదలగువాటిని ఉత్తరము, ఈ- మెయిల్, ఫోన్ కాల్ లేక యస్ యమ్ యస్ లేక వాట్సాప్ వర్తమానము ద్వారా వెంటనే పంపించుము.

మీ సహకారము మీకు చక్కగా సేవచేయుడానికి సహాయపడుతుంది!

మా చిరునామా :

ప్రతిధ్వనించు పిలుపు

10, మహమ్మద్ అబ్దుల్లా రెండవ వీధి, చేపాక్, చెన్నై- 600 005, ఇండియా

సెల్: ( + 91) 98412 71858/ 98410 71858 E.mail: sam@echoofhiscall.org




బయట యుద్ధములను ఎదుర్కొనుటకు దేవుడు మనలను పిలిచినప్పుడు శత్రువు లోపల ఇబ్బందులను కలుగజేయును...

నిజమైన శత్రువు గర్జించు సింహమువలె బయట వేచియున్నది.

70 సంవత్సరముల చెఱ తరువాత, దేవుని చిత్తమును నెరవేర్చుటకు బాహ్యపరమైన మరియు అంతరంగిక సవాళ్లను ఇశ్రాయేలీయులు ఏ విధముగా జయించారో ఎజ్రా మరియు హగ్గయి పుస్తకములు తెలియజేస్తాయి. ఈ పోరాటముల ద్వారా, దేవుడు వారి ఊహలకు మించి ఏ విధముగా పని చేశాడో దానికి వారు సాక్ష్యులయ్యారు.

బాహ్యపరమైన సవాళ్లు (ఎజ్రా 5వ అధ్యాయము)

దేవాలయమును పునర్నిర్మించు కాలమున ప్రజలు తీవ్రమైన బాహ్య సంబంధమైన ఒత్తిడిని ఎదుర్కొన్నారు.



దేవాలయమును పునర్నిర్మించు కాలమున ప్రజలు తీవ్రమైన బాహ్య సంబంధమైన ఒత్తిడిని ఎదుర్కొన్నారు:

- నిరంతర ఫిర్యాదులు మరియు వ్యతిరేకత
- వారి అధికారము గురించి ఇరుగుపొరుగు దేశాల నుండి అతిగా జోక్యం చేసుకునేలా విచారణలు సాగాయి.



రాజకీయ పరిశీలన, రాజైన దర్యావేషు రాజైన కోరేషు జారీ చేసిన ఆజ్ఞను పరిశీలించినప్పుడు.

- రాజకీయ పరిశీలన, రాజైన దర్యావేషు రాజైన కోరేషు జారీ చేసిన ఆజ్ఞను పరిశీలించినప్పుడు.

అంతరంగిక సవాళ్లు (హగ్గయి)

అదే సమయములో, వారు అంతరంగిక పోరాటములను ఎదుర్కొన్నారు:

- మొదటి దేవాలయముతో నిరంతర పోలిక.
- నిరుత్సాహము, భయము మరియు అధైర్యము అనేవి ఫలితాలుగా వచ్చాయి.

ఇది సుపరిచితమైనదిగా అనిపిస్తుందా?

- మనము దేవునికి దగ్గరగా ఒక అడుగు ముందుకు వేసినప్పుడు
- ఆయనకు సంతోషము కలిగించే జీవితము జీవించుటకు మనము ఎన్నుకున్నప్పుడు
- మన జీవితములలో ఆయన పిలుపును నెరవేర్చుటకు మనము పోరాడుచున్నప్పుడు.

ఇటువంటి అంతరంగిక మరియు బాహ్యపరమైన ఒత్తిడులను మనము ఎదుర్కొనలేదా?


ఈ పరధ్యానాలు ఉన్నప్పటికీ మనలో ఎంతమంది ముందుకు వెళ్తున్నారు? దేవుడు ఇచ్చిన స్వప్నములను మరియు పిలుపును ఎంతమంది విడిచిపెట్టారు?

దేవుడు మనకు ఈ రోజు జ్ఞాపకము చేయుచున్నాడు: మన జీవితములలో తన ఉద్దేశమును నెరవేర్చుటకు ప్రపంచమంతటిని కదలించు దేవుని మనము సేవించుచున్నాము. ప్రశ్న ఏమిటంటే- మనము ఇష్టపడుచున్నామా?

## 1. అంతరంగికముగా ఎదుర్కొన్న సవాళ్లు!

ఇశ్రాయేలీయులు దేవాలయమును తిరిగి కట్టుచున్నప్పుడు, వారు పోల్చుట అనే ఆత్మతో పోరాడారు. ఇది మనమందరము అనగా వయస్సుతో, లింగముతో లేక జాతీయతతో సంబంధము లేకుండ ఎదుర్కొను సమస్య- తరచుగా దానిని గ్రహించకుండ.

మన జీవితములను ఇతరులతో పోల్చు-కుంటాము. మన గృహములు, వాహనములు, ఉద్యోగ-ములు, జీతములు, జీవిత భాగస్వాములు, విద్య,



మన జీవితములను ఇతరులతో పోల్చుకుంటాము.

పిల్లలు- మన పరిచర్య మరియు పిలుపు కూడ. దీనిని చేయుట ద్వారా, తన దైవిక ప్రణాళికలో భాగముగా మనలో ప్రతి ఒక్కరిని దేవుడు ఎంత ప్రత్యేకముగా సృజించాడు అనే దానిని గుర్తించడములో విఫలమవుతాము.

బాహ్యపరమైన శత్రువులను ఎదుర్కొనుటకు ముందు, ఇశ్రాయేలీయులు వారిలోపలనే ఉన్నటువంటి యుద్ధముతో వ్యవహరించవలసియున్నది. వారు నూతన మందిరమును పాత మందిరముతో పోల్చుకున్నారు, వారి పనిని మరియు వారి కొరకు దేవుడు అప్పటికే చేసిన పనిని అనగా చెర నుండి వారిని తిరిగి తీసుకొని రావడము మరియు కోరేషు మరియు దర్యావేషు అను అన్యరాజులతో అనుగ్రహము పొందుట అను పనిని తక్కువ అంచనా వేశారు. వారు దేవునియొక్క ఆశ్చర్యకార్యములను మరచిపోవుటకు ఇది కారణమైనది. మనము పోల్చినప్పుడు, మనము కృతజ్ఞతలేని వారముగుదుము. ఇది నిరుత్సాహము, అధైర్యము మరియు ఉద్వేగభరిత-మైన ఇబ్బందికి నడిపించినది.

తరువాయి భాగము 8వ పేజీలో

GREAT COMMISSION PARTNERS
ECHO OF HIS CALL MINISTRIES SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్థులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుటకు (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుటకు (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## జూలై 19 2026నుండి 2026 ఆగస్టు 18వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

జూలై 19. మన ఉప సంపాదకులు మరియు వారి కుటుంబ సభ్యులందరిని ఆశీర్వదించినందుకు

జూలై 20. మా ప్రధాన సంఘమునకు నూతన విశ్వాసులను అధికముగా అనుగ్రహించినందుకు

జూలై 21. మా రెసిడెన్షియల్ మరియు సాయంకాల నెహెమ్యా బైబిల్ కళాశాల కోర్సులకు నూతన విద్యార్థులను పొందుకొనుటకు కృపతో సహాయమును చేసినందుకు

జూలై 22. యౌవన మరియు కిడ్‌కేర్ పరిచర్య కొరకు మా గ్లోబల్ విజన్‌ను ఆశీర్వదించినందుకు

జూలై 23. సువార్త అందని ప్రదేశములలో సువార్తను వ్యాపింపజేయుటకు మనుష్యులను బలపరచినందుకు

జూలై 24. మా విషన్ పనివారిచేత చూపబడిన గొప్ప సమర్పణను బట్టి

జూలై 25. 1969 నుండి మా మాసపత్రిక పరిచర్యపైన దేవుని సమృద్ధియైన ఆశీర్వాదములను బట్టి

జూలై 26. బాలాజీనగర్, సంతోషపురమ్ మరియు వేలచ్చేరి అను ప్రదేశములలో మా ఆదివారపు కార్యక్రమములకు నూతన విశ్వాసులు హాజరగుచుండుటను బట్టి

జూలై 27. మా యూట్యూబ్ పరిచర్యను, ప్రత్యేకముగా మారుమూల ప్రాంత-ములలో ఉన్న ప్రజలకు 5 విభిన్నముల వర్తమానము చేరుటకు ఆశీర్వదించినందుకు

జూలై 28. శక్తివంతమైన పనివారి ద్వారా మా సువార్త ముద్రణా యంత్రము మరియు దాని నిరంతర పనిని ఆశీర్వదించినందుకు

జూలై 29. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల, నెహెమ్యా బైబిల్ కళాశాలలు మరియు వేదాంత కరస్పాండెన్స్ కోర్సు అను మొదలగువాటి కార్యక్రమములన్నిటిని ఆశీర్వదించినందుకు

జూలై 30. మా రాష్ట్ర కో- ఆర్డినేటర్లు మరియు వారి సహవాసమును బట్టి

జూలై 31. మన దేశమును కాపాడుచున్నందుకు

ఆగస్టు 01. పాస్టర్. యస్ శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబముపై సమృద్ధియైన ఆశీర్వాదములను బట్టి

ఆగస్టు 02. వారి ప్రార్థనలు మరియు నమ్మకమైన సహకారమును బట్టి మా సహకారులను ఆశీర్వదించినందుకు

ఆగస్టు 03. మా పనివారి కుటుంబములమీద ఆయన ఆశీర్వాదములను బట్టి

## ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

ఆగస్టు 04. సువార్త అందని ప్రదేశములకు సువార్తను తీసుకొని వెళ్లుటకు మనుష్యులను బలపరచునట్లు

ఆగస్టు 05. అన్ని విశ్వాసముల ప్రజల మధ్య ఐక్యత మరియు సమాధానము కొరకు

ఆగస్టు 06. దేవుని యెదుట అన్ని దేశాల మధ్య యథార్థత కొరకు

ఆగస్టు 07. ప్రపంచమంతట సమాధానము నిలిచియుండునట్లు

ఆగస్టు 08. అన్ని క్రైస్తవ సంస్థలు మరియు పరిచర్యలకొరకు

ఆగస్టు 09. 58వ సంవత్సర పరిచర్యలోనికి మేము ప్రవేశించుచున్నందుకు దేవుని ఆశీర్వాదములకొరకు.

ఆగస్టు 10. మా సీనియర్ పాస్టర్, యస్. శ్యామ్ సెల్వ రాజ్ యొక్క ప్రణాళికల-మీద దేవుని నడిపింపు మరియు ఆశీర్వాదమును బట్టి

ఆగస్టు 11. మా విషన్ ఫీల్డులలో సేవచేయుచున్న పనివారిని బట్టి

ఆగస్టు 12. మా సీనియర్ పాస్టర్ తన జీవిత చరిత్రను వ్రాయుటలో సఫలత పొందినందుకు.

ఆగస్టు 13. రష్యా మరియు ఉక్రెయిన్ దేశాల మధ్య జరుగుచున్న యుద్ధము ముగించబడులాగున.

ఆగస్టు 14. ప్రపంచమంతట సమాధానము నిలిచియుండునట్లు

ఆగస్టు 15. మా కో- ఆర్డినేటర్లు మరియు పాస్టర్లకు నూతన బలము మరియు ప్రోత్సాహముకొరకు

ఆగస్టు 16. కుటుంబములను విడదీయుటకు వెదకుచున్న సాతాను చెడు పనులు నాశనము అగులాగున

ఆగస్టు 17. విరామ బైబిల్ పాఠశాల సమయమున యేసుక్రీస్తు ప్రేమచేత తాకబడిన వందలమంది పిల్లలు ప్రభువునందు నిరంతరము స్థిరులుగా ఉండి మరియు నమ్మకముగా సంఘమునకు కూడు-కొనునట్లు

ఆగస్టు 18. మా సీనియర్ పాస్టర్, పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ మరియు ఆయన కుటుంబమును సమస్త కీడులనుండి దేవుడు కాపాడునట్లు.

4వ పేజీ తరువాయి భాగము

పూర్వకాలమున ఈ మందిరమునకు కలిగిన మహిమను చూచినవారు మీలో ఉన్నారు గదా, అట్టివారికి ఇది ఎట్టిదిగా కనబడుచున్నది?... (హగ్గయి 2:3).



పూర్వకాలమున ఈ మందిరమునకు కలిగిన మహిమను చూచినవారు మీలో ఉన్నారు గదా?

- గూతన దేవాలయము చిన్నదిగా కనిపించినది
- మూలపదరులు పరిమితమై యుండెను
- సొలొమోను యొక్క దేవాలయ వైభవము వారి ప్రస్తుత పని మరుగున పడవేసినది
- ఒకప్పుడు నాశనమైన దేవాలయమును ప్రజలు తిరిగి కట్టుచున్నారు.

వారు రెండు స్వరములను విన్నారని బైబిల్ సెలవిచ్చుచున్నది.

1. మొదటి దేవాలయంమును చూచినవారి స్వరము-కొన్ని సంవత్సరముల క్రితం వారు చూచిన మహిమకు ప్రస్తుత నిర్మాణమును పోల్చినప్పుడు వేదన మరియు బాధతో కూడిన కేక.
2. ప్రస్తుత తర స్వరము, వారి ప్రసిద్ధిగాంచిన పని నెరవేర్పు పట్ల సంతోషముతో కేకలు వేశారు. మొదటి వర్గం వారి కంటే రెండవ వర్గం వారి సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ, విచార-భరితమైన స్వరమే మరింత బలముగా వినిపించింది.

అయినప్పటికి, నిరాశ స్వరమే గంభీరముగా వినిపించింది.

ఏది ఏమైనా, ఎజ్రా పుస్తకము 6వ అధ్యాయము లోతైన సత్యమును బయలుపరుస్తుంది - మొదటి దేవాలయము సొలొమోను యొక్క సంపదను కలిగియుండెను, అయితే తరువాయి దేవాలయము దేవుని యొక్క గొప్ప ఉద్దేశమును కలిగియుండెను.

- అన్యరాజులనుండి ఊహించని వస్తువులు వచ్చాయి
- దైవిక అధికారముతో పని పూర్తయినది.
- రాజు చేత కాపుదల అనుగ్రహించబడినది.
- ఆరాధన తిరిగి పునరుద్ధరించబడినది



ఈ కడపటి మందిరముయొక్క మహిమ మునుపటి మందిరము యొక్క మహిమను మించునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు.

సమాధానము మరియు స్థిరత్వమును తిరిగి పునరుద్ధరించబడ్డాయి.

ఈ కడపటి మందిరముయొక్క మహిమ మునుపటి మందిరము యొక్క మహిమను మించునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చు-చున్నాడు. హగ్గయి 2:9.

ఈ అధిక మహిమ ఆకారము లేక బంగారము గురించి కాదు. ఇది దేని గురించి అనగా:

- వ్యతిరేకతలో దేవుని నమ్మకత్వము
- వినయమనస్కులైన మరియు విధేయులైన ప్రజల మధ్యలో దేవుని సన్నిధి
- అత్యంత ప్రాముఖ్యముగా, యేసుక్రీస్తు తనకు తానే ఈ మందిరమునకు తరువాత దర్శించును అనేది వాస్తవము.

దేవుని పనిని మెచ్చుకోనంత పోలిక వారి మనస్సులకు గ్రుడ్డితనమును కలుగజేసినది. - అయితే దేవుడు, తన కనికరములో, మనలను లేవనెత్తుటకు సరియైన సమయములో ప్రోత్సాహమును పంపించాడు.

ధైర్యముగా ఉండుము!

హగ్గయి 2:4నందు, దేవుడు ప్రవక్త ద్వార మాట్లాడాడు:

అయితే ప్రస్తుతము ధైర్యముగా ఉండుము, ఓ జెరుబ్బాబెలు...

ధైర్యముగా ఉండుము, ప్రధాన యాజకుడగు యెహోజాదాకు కుమారుడైన యెహోషువ.

ధైర్యముగా ఉండుము, ... పనిచేయుము, నేను మీకు తోడుగా ఉన్నాను...

...మూడుసార్లు, దేవుడు బలమును అజ్ఞా-పించాడు - తన సన్నిధిని వారికి తిరిగి నిశ్చయముగా తెలియజేశాడు - నా ఆత్మ మీ మధ్యన ఉన్నది గనుక భయపడకుడి. హగ్గయి 2:5.

నేడు, దేవుడు సెలవిచ్చుచున్నాడు. ధైర్య-ముగా ఉండుము. మీరు దేని ద్వారా వెళ్లుచున్నప్పటికీ, చింతించవద్దు, నేను మీకు తోడుగా ఉన్నాను.

తరువాయి భాగము 9వ పేజీలో

NEHEMIAH BIBLE COLLEGES,
Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Rush for admission!
Medium :Tamil (Part Time)
Hindi (Part Time)
Diploma in Theology &
Bachelor of Theology
Qualification :
10th Standard & above
Recognised by
International Christian Leaders &
Senior Pastors for the past 56 years
Contact :
The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## ప్రధాన కార్యాలయములోని మా పరిచర్యల కొరకు దయచేసి ప్రార్థించుము

| | | |
|---|---|---|
| 1. ప్రార్థన కార్యక్రమము | - | 24 గంటలు |
| 2. బైబిల్ కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సులు | - | ఇంగ్లీషు, తమిళ్ మరియు హింది |
| 3. ప్రతిధ్వనించు పిలుపు | - | మాస పత్రికలు |
| ఇంగ్లీషు, తమిళ్, మళయాళమ్, తెలుగు, హింది, కన్నడ, మరాఠి, గుజరాతి, బెంగాలి, ఒడియా, నేపాలి, అస్సామెసె, పంజాబి, ఉర్దు, సిన్హళ మరియు ఆఫ్రికన్ | | |
| 4. నెహెమ్యా బైబిల్ కళాశాలలు ( మూడు కేంద్రాలు) ( సాయంకాల మరియు రెసిడెన్షియల్) | | |
| 5. వేదాంత కరస్పాండెన్స్ కోర్సులు | - | ఇంగ్లీషు మరియు తమిళము |
| 6. శాఖ సంఘములు | : | సంతోషపురము, బాలాజీనగర్ మరియు వేలచేరి |
| 7. సువార్త భాగస్వాములు (పాస్టర్ల నెట్‌వర్క్) | | |
| 8. శిక్షణ కార్యక్రమములు | | |
| 9. క్రూసేడులు | | |
| 10. సాహిత్యమును పంచుట మరియు దానిని కొనసాగించుట | | |
| 11. సువార్త ముద్రణా యంత్రము | - | ప్రచురణలు |
| 12. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల | - | గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల |
| 13. సండేస్కూల్స్ (చేపక్) | : | ఆదివారము ఉదయము 10 : 30 గంటలకు |
| (వేలచేరి, బాలాజీనగర్ మరియు సంతోషపురము) | : | ఆదివారము మధ్యాహ్నము 3 : 00 గంటలకు |
| 14. తెల్లవారుజామున కార్యక్రమము | : | ఆదివారము ఉదయము 5 : 30 గంటలకు |
| 15. ప్రారంభ ప్రార్థన | : | ఆదివారము ఉదయము 8 గంటలకు |
| 16. తమిళ్ కార్యక్రమము | : | ఆదివారము ఉదయము 8 : 30 గంటలకు |
| 17. యౌవనుల మీటింగ్ | : | ఆదివారము ఉదయము 11 గంటలకు |
| 18 సహవాస భోజనము | : | ఆదివారము మధ్యాహ్నము 1 గంటకు |
| 19. తెలుగు కార్యక్రమము | : | ఆదివారము సాయంకాలము 4 గంటలకు |
| 20. హింది కార్యక్రమము | : | ఆదివారము సాయంకాలము 5 గంటలకు |
| 21. తమిళ్ మరియు ఇంగ్లీషు కార్యక్రమము | : | ఆదివారము సాయంకాలము 6 గంటలకు |
| 22. అభిప్రాయ సమయము | : | ఆదివారము రాత్రి 7 : 30 గంటలకు |
| 23. స్త్రీల ప్రార్థన | : | బుధవారము సాయంకాలము 5:30 గంటలకు |
| 24. హింది ప్రార్థన | : | బుధవారము సాయంకాలము 7 గంటలకు |
| 25. పురుషుల ప్రార్థన | : | శుక్రవారము సాయంకాలము 7 గంటలకు |
| 26. శిష్యత్వపు సమావేశము | : | శనివారము సాయంకాలము 6 గంటలకు |
| 27. గృహ కూడికలు | : | మంగళ మరియు గురువారము సాయంకాలము 6:30 గం. |
| 28. ప్రత్యేక ప్రభువు బల్ల | : | ప్రతి నెలలో మొదటి ఆదివారము ఉదయము 6 గం. |
| 29. పరిచారకుల పునఃసమీక్ష సమావేశము | : | మొదటి శనివారము సాయంకాలము 6:00 గంటలకు |
| 30. తలిదండ్రుల ప్రార్థన | : | మొదటి ఆదివారము సాయంకాలము 4 గంటలకు |
| 31. రాత్రి పార్థన | : | రెండవ శుక్రవారము రాత్రి 9:30 గంటలకు |
| 32. ఉపవాస ప్రార్థన | : | మూడవ శనివారము ఉదయము 9:30 గంటలకు |
| 33. ప్రభువు బల్ల | : | రెండవ ఆదివారపు కార్యక్రమములు |
| 34. యౌవనుల మరియు పిల్లల ప్రార్థన | : | ప్రతిరోజు రాత్రి 10 గంటలకు |
| 35. ఉపోద్ఘాతముల ధ్యానము | : | ప్రతిరోజు ఉదయము 9 గంటలకు |
| 36. కార్యాలయము | : | ఉదయము 9 నుండి రాత్రి 9 వరకు (ఆదివారములు తప్ప) |

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్ కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హింది-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే బైబిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్మును ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాథ పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| **Account Name** | : | **ECHO OF HIS CALL EDUCATIONAL TRUST** |
| **Account Number** | : | **1023 2923 805** |
| **Bank Name** | : | **STATE BANK OF INDIA** |
| **Branch** | : | **TRIPLICANE, CHENNAI - 600 005** |
| **IFSC Code** | : | **SBIN 0000249** |
| **SWIFT Code** | : | **SBI NIN BB 455** |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)

చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)


## మన సంఘములలో అటువంటి బలమైన స్తంభములను మనము కావలసియున్నాము!

### జయించువానిని నా దేవుని ఆలయములో ఒక స్తంభముగా చేసెదను... ప్రకటన.. 3:12



నా యౌవన దినములలో, చెన్నైలోని అపొస్తలిక్ క్రిస్టియన్ అసెంబ్లీనందు నేను స్థిరముగా నాటబడ్డాను, ఈ సంఘమును కీర్తిశేషులైన పాస్టర్ జి. సుందరం గారు నడిపించుచుండిరి. ఈయన బలమైన ఆత్మసంబంధమైన నాయకుడు, తన భక్తితో కూడిన జీవితము ద్వారా, శక్తివంతమైన ప్రసంగం మరియు నమ్మకత్వముతో కూడిన శిక్షణ, దేవుని రాజ్యము కొరకు వేలమంది పరిచారకులను లేపినది. ఈయన అసాధారణమైన జ్ఞాపక శక్తిని కూడ కలిగియుండెను మరియు ఆదివారపు కార్యక్రమములకు నమ్మకముగా ఎవరు హాజరయ్యారు మరియు ఎవరు హాజరు కాలేదు అనే దానిని చాలా సులువుగా గుర్తించగలడు.

ఈయన నాయకత్వము క్రింద ఉన్న అనేక నమ్మకమైన పనివారిలో ముగ్గురు ప్రసిద్ధిగాంచిన వారు ఉండిరి. వారెవరనగా కీర్తిశేషులైన టి. సెల్వరాజ్, రాష్ట్ర ప్రభుత్వ సేవకుడు, కీర్తి శేషులైన సహోదరుడు విక్టర్ స్వామిదాస్ (రైల్వే డిపార్టుమెంటు నుండి) మరియు కీర్తి శేషులైన సహోదరుడు. యల్. యమ్. జెయమోహన్, జయకుమారెగా కూడ పిలువబడ్డాడు(కేర్లి ఉన్నత పాఠశాల నుండి).



అనేకులైన యౌవనులవలె, నా ప్రభుత్వ విధుల వలన ఆదివారపు కార్యక్రమములకు నేను హాజరుకాని సందర్భములు ఉండెను. ఆ సమయములలో, ఈ సమర్పణ కలిగిన దేవుని సేవకులు పోలీసు అధికారుల అప్రమత్తతో నా కోసం అవిశ్రాంతంగా గాలిస్తూ, నా పని ప్రదేశంలోనూ, క్యాంటీన్లలోనూ, ఇతర చోట్లనూ నన్ను కనుగొనేవారు. వారు ప్రేమతో నాకు సలహా చెబుతూ మరియు సంఘ కార్యక్రమములకు నమ్మకముగా హాజరు కావడములో ఉన్న ఆశీర్వాదములు మరియు ప్రాముఖ్యతను నాకు బోధించువారు మరియు సంఘములోని ప్రతి కార్యక్రమములో పాలుపొందుటలో ఉన్న ఆశీర్వాదమును బోధించువారు.

వారు ఇష్టపూర్వకముగా వారి సమయమును, ధనమును, మరియు శక్తిని నన్ను సరియైన ఆత్మసంబంధమైన మార్గములో ఉంచుటకు ఖర్చుపెట్టేవారు. నా ఆత్మ సంబంధమైన జీవితమును రూపుదిద్దుటలో వారి ప్రయాస మరియు సమర్పణ ప్రాముఖ్యమైన పాత్రను పోషించినది. కొన్ని విషయములలో వారు చాలా కఠినముగా ఉన్నప్పటికీ, వారు ఓపిక కలిగియుండిరి, కనికరము మరియు నావంటి యౌవన విశ్వాసులను శిష్యులనుగా తయారుచేయుటలో లోతైన సమర్పణను కలిగియుండిరి.

తరువాత, ప్రతిధ్వనించు పిలుపు పరిచర్యలను ప్రభువు కృపచేత ఆశీర్వదించినప్పుడు, ఈ మనుష్యులు వారి సహాయకరమైన చేతులను తండ్రి ప్రేమతో విస్తరింపచేశారు. వారు మా సంఘములలో వారి ప్రసంగము మరియు ప్రత్యేక సభల ద్వారా క్రమముగా పరిచర్యచేయుచున్నారు. నా జీవితములో మాత్రమే కాదు వేలమంది స్త్రీ. పురుషుల జీవితములలో నిరంతర ప్రభావమును చూపారని నేను నిశ్చయముగా విశ్వసించుచున్నాను.

వారి నడిపింపు క్రింద రూపించబడినవారు మరియు శిక్షణపొందినవారు సంఘమునకు మరియు దాని కాపరికి బాధ్యతగలవారిగా ఉండునట్లు నడిపించబడ్డారు. వారు వ్యక్తిగత గుర్తింపు కొరకు ప్రయాసపడలేదు, అయితే దేవుని మహిమకొరకు మాత్రమే. ప్రభువు వారి జ్ఞాపకములను మరియు సంతతిని సమృద్ధిగా ఆశీర్వదించునుగాక.



నేటి సంఘములలో ఉన్నతమైన సమర్పణ కలిగి, స్వార్థములేని మరియు నమ్మకమైన స్త్రీ. పురుషులను మరొకసారి దేవుడు లేపాలనేదే నా ఆసక్తితో కూడిన ప్రార్థన.

****************

6వ పేజీ తరువాయి భాగము

- ఇదే వాగ్దానము యెహోషువాకు ఇవ్వబడినది - ధైర్యముగా ఉండుము, బలవంతుడిగా ఉండుము, దేవుడైన యెహోవా నీకు తోడుగా ఉండును (యెహోషువా 1:9).
- అదే నిశ్చయత యెషయా 41:10 నందు ఇవ్వబడినది - భయపడకుము, నేను నీకు తోడైయున్నాను, నేను కుడిచేతిని పట్టుకొందును మరియు సహాయము చేయుదును.



నేను కుడిచేతిని పట్టుకొందును మరియు సహాయము చేయుదును.

మనము పోల్చుకున్నప్పుడు, నిరుత్సాహము మరియు భయము వెంబడించును. మనము ఇతరులతో పోల్చుకొనుటను నిలిపివేయాలి. మనము పరలోక-సంబంధమైన పిలుపును కలిగియున్నాము.

## 2. బాహ్యపరముగా సవాళ్లను ఎదుర్కొన్నాము!

అంతరంగిక పోరాటములను సంబోధించిన తరువాత, ఇశ్రాయేలీయులు వారి ప్రాంత అధికారు-లనుండి బాహ్యపరమైన వ్యతిరేకతను ఎదుర్కొ-న్నారు:

ఈ దేవాలయమును కట్టుటకు మరియు ఈ ప్రాకారమును పూర్తిచేయుటకు మీకు ఎవరు ఆజ్ఞాపించారు?

వ్యతిరేకత ఎదుర్కొనడము అనగా దేవుడు మనలను విడిచిపెట్టాడని అర్థము కాదు. మనకు బదులుగా దేవుడు నిజముగా ఎప్పుడు పనిచేయుచున్నాడో గుర్తించుటకు అత్మ సంబంధమైన వివక్షణ మనకు అవశ్యమైయున్నది. మరియు తన చిత్తముతో ఏదైనా సరిపోనప్పుడు, తన రాజ్య అభివృద్ధి కొరకై మనము ఎదుర్కొను ప్రతి వ్యతిరేకతను దేవుడు ఉపయోగించు-కొనగలడు, ప్రత్యేకముగా ఆయన చిత్తమునకు విధేయులమై మనము నడుచుకొనుచున్నప్పుడు.

- దావీదు గొల్యాతును ఎదుర్కొన్నాడు
- నెహెమ్యా సన్బల్లటును మరియు టోబీయాను ఎదుర్కొన్నాడు
- పౌలు యూదులలో నుండి అవిధేయులద్వార హింసను ఎదుర్కొన్నాడు.
- ప్రతి చోట తొలి క్రైస్తవులు వ్యతిరేకతను ఎదుర్కొన్నారు.
- అయినప్పటికీ, ఈ పరిస్థితులన్నిటిలో దేవుని నామము మహిమపరచబడినది.

అదేవిధముగా, ఈ అధ్యాయములో, మనము వ్యతిరేకత లేవనెత్తడమును చూస్తాము. ప్రజలు వారి ఉద్యోగములను, కుటుంబములను, మరియు విలాసవంతమైన జీవితములను నాశనమైన దేవాలయమును తిరిగి కట్టుటకు విడిచిపెట్టారు. వారు గొప్ప త్యాగములను చేశారు. అయినప్పటికీ, మెప్పును పొందుకొనుటకు బదులు, వారు విమర్శలను పొందుకున్నారు - ప్రోత్సాహమునకు బదులుగా విమర్శ మరియు వారి పని నిరంతరము సవాలు చేయబడినది.

ప్రజల నుండి గుర్తింపును ఎదురుచూడవద్దు, దేవుడే మనకు బహుమానమును ఇచ్చువాడు, ఆయన చిత్తమును నిరంతరము నమ్మకముగా నెరవేర్చుము.

ప్రియమైన స్నేహితులారా, మీరు వ్యతిరేక-తను ఎదుర్కొన్నప్పుడు, భయపడవద్దు. అయితే యూదుల పెద్దలమీద వారి దేవుని కన్నులు నిలిచి ఉండెను, నేటివరకు మన ప్రభువు కన్నులు మా మీద ఉన్నాయి. ఈ మాట మీ కొరకే ఉండవచ్చును. మీకు వ్యతి-రేకముగా ఆయుధములు రూపింపబడవచ్చును, అయితే అవి వర్ధిల్లవు, నేరారోపణలు ఎదురవుతాయిన అయితే అవి నిలువవు.

దేవుడు ఏమి చేశాడు?

ఆయన పోరాటము చేసినప్పుడు, ఆయన భూమ్యాకాశములను కంపింపజేయును (హగ్గయి 2:21). మనకు అనుకూలముగా పనిచేయుటకు విశ్వాసములో సమస్తమునకు ఆయన ఆజ్ఞాపించును.

వారికి వ్యతిరేకముగా ప్రతిది కనిపిస్తు-న్నప్పటికీ, మనము ఎజ్రా 6.12వ వచనములో మొదటి దర్యావేషు ఆజ్ఞ ఇచ్చాడు మరియు అది అతి వేగముగా జరుగవలెనని వ్రాయించి అతడు తాకీదుగా పంపించెను.

వారికి వ్యతిరేకముగా ఫిర్యాదులను పొందు-కున్న రాజే ఇప్పుడు ఆజ్ఞను జారీ చేశాడు అదేమనగా ఎటువంటి జోక్యము లేకుండ పని పూర్తి అవ్వాలని ఆజ్ఞాపించడము.

- అతడు అధికారపూర్వకముగా దేవాలయమును తిరిగి కట్టుటకు తిరిగి స్థిరపరచాడు. దేవుని మందిరపు పని జరుగనియ్యుడి. (ఎజ్రా 6:7).
- రాజు యొక్క సొమ్ములోనుండి వారి పనికి కావలసిన ధనమును ఇవ్వమని అతడు ఆజ్ఞాపించాడు (ఎజ్రా 6:8).
- బలులు అర్పించుటకు ప్రతిదినము కావలసిన వాటిని సహాయము చేయుమని ఆజ్ఞాపించాడు (ఎజ్రా 6:9-10).
- పనికి ఎవరైనా ఆటంకము కలుగజేస్తే తీవ్ర శిక్షలు ఉంటాయని అతడు హెచ్చరించాడు (ఎజ్రా 6:11-12).

రాజైన దర్యావేషు యొక్క స్పందన కేవలము సహాయకరముగా మాత్రమే కాదు - అది కాపాడేది మరియు వెహార్యముతో కూడుకొనినది.

వ్యతిరేకతగా ఏదైతే ప్రారంభించబడినదో అదే చివరకు ప్రజలు ఊహించినదాని కంటే ఎక్కువగా దేవాలయమును తిరిగి కట్టుటలో వారి ప్రయత్నమును బలపరచినది.

దేవుడు తన ఉద్దేశమును ప్రకటించినప్పుడు (హగ్గయి 2).

ఆయన దానిని నెరవేర్చుటకు మానవ వ్యవస్థలను తిరిగి ఏర్పరుస్తాడు(ఎజ్రా 6).

ఈ నెలలో, దేవుడు నీకు వ్యతిరేకముగా చెప్పబడిన ప్రతి వ్యతిరేకమైన మాటను అధిగమించి మరియు నీకు కీడు చేయుటకు ఉద్దేశించబడిన దానిని నీకు అనుకూలముగా మలచును. తన ప్రజల జీవితములలో తన ఉద్దేశమును నెరవేర్చుటకు వ్యవస్థలన్నిటిని తిరిగి ఏర్పరచినప్పుడు, నేడు ఆయన నీ జీవితములో కూడ ఆయన దానిని నిశ్చయముగా చేయును. ఆయన కన్నులు నీమీద ఉంచి చూస్తు ఉన్నాయి.

మనము చేయవలసినది ఏమిటనగా ఆయనయందు విశ్వసించడము. సిలువలో ప్రదర్శించ-బడిన ఆయన ప్రేమ కొలవలేనిది. యేసుక్రీస్తు చనిపోయాడు కాబట్టి విజయవంతముగా మనము జీవించగలము.

కాబట్టి, సృష్టికర్తయందు నీ విశ్వాసమును ఉంచుము.

---

## గమనిక

మా మొబైల్ నంబర్లను మీ మొబైల్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

- సంపాదకుడు

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

| | |
|---|---|
| Branch | : **Triplicane, Chennai-5** |
| Name | : **S. Sam Selva Raj** |
| A/C No. | : **1023 2934 679** |
| IFSC | : **SBIN 00 00 249** |

SWIFT CODE : **SBI NIN BB 455**

### *2. Bank : ICICI Bank*

| | |
|---|---|
| Branch | : **Anna Salai, Chennai-6** |
| Name | : **Echo of His Call** |
| A/C No. | : **6038 0502 2319** |
| IFSC | : **ICIC 000 6038** |

### *3. Bank : State Bank of India*

**(This Account is for Tax Exemption for Indians only )**

| | |
|---|---|
| Branch | : **Triplicane, Chennai-5** |
| Name | : **Echo of His Call Educational Trust** |
| A/C No. | : **1023 2923 805** |
| IFSC | : **SBIN 00 00 249** |

## OUR QR CODE:

ECHO OF HIS CALL

Scan to pay with any UPI app

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**

*****

**E.mail : sam@echoofhiscall.org**

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ అంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/24-26**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS Patrika Channel"**
**on 6th JULY , 2026**
**If un-delivered please return to:**
**ECHO OF HIS CALL (TELUGU)**
**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

*JESUS LOVES YOU!*

To

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers**, New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**